IJERSS | Volume 1 | Issue 1 | January 2014

పరిశోధనా పత్రము

# నండూరి ఎంకి

తెలుగు సాహిత్యం

| శ్రీమతి సి.హెచ్.నాగేశ్వరి | ఆంధ్రా భాషోపన్యాసకురాలు బి.బి.హెచ్.డిగ్రీ కళాశాల వేటపాలెం. |
|---|---|

"ఎంకి" .. ఈ పేరు తలుచుకోగానే ముద్దబంతి పువ్వే కనులముందు కదులుతుంది. నిండైన రేకులతో, కన్నులపండుగచేసే రంగులతో అందం, ఆకర్షణ, అమాయకత్వం, స్వచ్ఛత, పవిత్రత కలిసిన ముగ్ధమనోహర సౌందర్యానికి ప్రతీక.

అలాంటి అందం, ఆకర్షణ, అమాయకత్వం, నిర్మలత్వం వీటితో పాటు కొంత గడుసుదనం, మరికొంత చిలిపితనం, ప్రేమ, విరహం, నమ్మకం – వీటన్నింటి కలబోత ఎంకి. ఆంధ్రులు – అందునా జానపదుల కలలకు నండూరి వారిచ్చిన కవితారూపం ఎంకి.

ఒక అద్భుత సౌందర్యాన్ని చూడగానే బాపూబొమ్మ, రవివర్మ చిత్రం, అజంతాశిల్పం గుర్తుకు వచ్చినట్లే జనపదాల్లోని ముగ్ధమనోహర సౌందర్యాన్ని చూడగానే నండూరి వారి ఎంకి గుర్తుకువస్తుంది. నండూరి వారు తమ జానపద ఊహాసుందరికి తమ కవితా శక్తితో సజీవత్వాన్ని, శాశ్వతత్వాన్ని ప్రసాదించారు.

"ఎంకి" – ఈ రెండక్షరాల స్మరణతో పఠితల హృదయాలు తుమ్మెదలై, ఆ తుమ్మెదలు స్వచ్ఛమైన ప్రకృతి సౌందర్యంతో నిండిన పల్లెలు, పల్లెలోని పంట కాల్వలు, పొలాలు, తోటలు, మంచెలు, డొంకలు – ఒకటేమిటి వరుస పెట్టి అన్నిటి వెంట పరుగులు తీస్తాయి. ఎంకి – నాయుడు బావల ప్రణయంతో పండిపోతాయి. వారి విరహంతో వేగిపోతాయి – మొత్తంగా నండూరివారి భావనలతో మమేకమవుతాయి. ఇదీ, వారి జానపద కవితాలేఖినికున్న శక్తి.

ఎంకి కేవలం జానపద కవితానాయికేకాదు, నాయుడుబావకు ప్రణయదేవత మాత్రమేకాదు– సీత, సావిత్రి, దమయంతి మొదలైన పురాణ పతివ్రతలకు దీటైన ఇల్లాలు, సాధ్వి, ప్రబంధనాయికలతో సరితూగగల సౌందర్యమూర్తి శృంగార రసాధిదేవత.

"కార్యేషుమంత్రి, కరణేషుదాసీ
భోజ్యేషుమాతా, శయనేషురంభా
రూపేచలక్ష్మి క్షమయాధరిత్రీ
షట్కర్మయుక్తా సహధర్మపత్నీ " –– అన్న ఆర్యోక్తికి అసలు సిసలు నిదర్శనం అష్ట విధశృంగార నాయికలను తనలో యిముడ్చుకున్న అపర రతీదేవి.

"మనిసేసొాయి । మనిసిమాటేసొాయి ।

మనిసివోసనేసొాయి । మనిసేసొాయి

అందాు నాఎంకి వుందంటే సొాయి ।

నిబ్బరముగా రేత్రినిదరపోయ్యేను" – అని

నాయుడుబావ పరోక్షంలో గూడ తనతూపుతోనే గడుపేటంతగా అతనిని తన ఆదీనంలోనే వుంచుకోగల్గిన స్వాదీనపతిక ఎంకి.

"మెళ్ళోపూసూ పేరు

తల్లోపూవూ సేరు

కళ్లెత్తితేసొాయి

కనకాబిసేకాయి"

"నారాజు కగుశయ్య

రేరాజు చేరెనని

శయ్యసదరును యెంకి!

చంద్రుగనికనులార్చు!" – ఇలా తన నాయెడుబావకోసం తాను సింగారించుకొని, శయ్యను సవరించి పడకటింట వేచియున్న వాసక సజ్జిక ఎంకి.

" ఈ రేయి నన్నొల్ల నేరవా ! రాజా !

ఎన్నాయి సొగసంత యేటి పాలేనటర !

యోయితురంతామేసి

యేరు నెమరేసింది

కువరపు నాబతుకు

కుత నిదరయ్యిది" అని తన ప్రియుని రాకకై తహతహలాడున విరహోత్కంఠిత ఎంకి.

"రాయిరేయినొ పూలెజాలి నొలికెదురా!

పేయిపేనీకంటె చాుసూబాయుదురా!

నాయలికిడుకి నేనె

రేయికొండునడు

శిఖర శిఖరమ్మునీ

ముఖమెచూపునురా!" – అని సంకేతస్థలమునకు వచ్చి తన నాయుడు బావ కనుపించకపోవుటచే వియోగవ్యధనొందిన విప్రలబ్ధ ఎంకి.

" ఆనాటి నావోడు సెందురూడా !

అలిగిరాలేదోయీ సెందురూడా !

' యెంకి ! మనమిద్దరమె

యెవ్వరొద్దన్నాడు,

"యీ సేయియీతోట

లింకనీ వన్నాడు " – అని నాయుడు బావతో కలహించి, అతడు తనను విడచి వెళ్లాక పశ్చాత్తాపము నొందిన కలహాంతరిత ఎంకి.

"దూరాన నారాజు కేరాయిడౌనో !

ఈ రోజునారాతలేరాలు పాలో !

సీమ సిటుకనగానే

సెదిరిపోతది మనసు

కాకమ్మ సేతైన కబురంపడారాజు" – అని దూరాన వున్న నాయుడు బావ కోసం వియోగవ్యధతో కృశించిన ప్రోషిత భర్తృక ఎంకి.

"జామురేతిరి యేళ జడుపు గీడుపూమాని

సెట్టు పుట్టాదాటి సేనులో నేనుంటె

మెల్లంగా వస్తాది నాయెంకి !

సల్లంగా వస్తాది నా యెంకి ! – ఇలా తన నాయుడు బావకోసం జామురేతిరి వేళ చేనుకు వెళ్ళిన అభిసారిక ఎంకి

స్వాధీన పతికయైన యెంకి యేనాడు ఖండితగా మారవలసిన అవసరం రాలేదు. ఎంకి ప్రేమ చెరలో అంతగా బందీ అయ్యాడు నాయుడు బావ.

అష్టవిధ శృంగార నాయికలను ఎంకిలో అతి మనోహరంగా ఆవిష్కరించారు నందూరి సుబ్బారావుగారు.ఎంకి యొక్క ముగ్ధ మనోహర రూప లావణ్యాలను రెండే రెండు వాక్యాల్లో సంపూర్ణంగా చెప్పి "అలతి అలతితునియల కాహళ సందియించిన విధము" – అని పాల్కురికి సోమన కవిత్వమునకు చెప్పిన నిర్వచనాన్ని సార్థకం చేశారు.

"ఆరిపేయవే దీపమూ !
యొుగులో నీ మీద – సొుపలేనేమనసు !
ఆరిపేయవే దీపమూ" !

ఏ ఉపమానాలుతోనూ ఉత్ప్రేక్షలుతోనూ పనిలేకనే సహజ సుందరంగా ఎంకి ఎన్నెలంటి అందాన్ని సున్నితంగా ద్యోనిగా స్ఫూరింపజేశారు.

"ఉత్తమాయిల్లాలి నోయి !
నన్నుసురు పెడితే దోసమోయి !" – అని ఎంకి చేతే ఆమె సౌశీల్యాన్ని గూర్చి చెప్పించారు.
"మనిసేసాలు ! మనిసి మాటేసాలు !
మనిసివోసనేసాలు ! మనిసే సాలు
ఏతాము కెదురుంగ యెంకుంటేసాలు
వొంటరిగ సిటికేసి కుంట కలిపేను" – అని నాయుడు బావ ఎంకి తోడుంటే చాలుఏ కష్టమైనా తనకు ఇష్టమే– అని ఆమె పట్ల తనకున్న గాడానురాగం ప్రకటించాడు.
"నీతోటె ఉంటాను నాయుడు బావా !
నీ మాటెయింటాను నాయుడు బావా!" – అంటూ నాయుడు బావకు అనుకూలవతియైన యిల్లాలైందియెంకి. ఎంకిలోని చిలిపి తనాన్ని సుబ్బారావుగారు. –
" అద్దమొుంటాది అందాలు తెలుప
ముద్దుమాటాలు కెంకిదే ముందు నడక !
కంటెదరనాకాడ కనిపెుపలోని నీడ
సూసుకొంటానొసట సుక్కెట్టుకుంటాది" – అనే కవితలో నాయుడు బావ నోటిగుండా చెప్పించారు.

ఈ విదంగా నండూరివారు తన జానపద ఊహాసుందరి, తన కవితకు ఆదారము, తన బావనకు ఆలంబన అయిన ఎంకిని – ఏ పురాణ పతివ్రతలకు, ఏ ప్రబంద నాయికలకు తీసిపోనివిదంగా, అంతకన్నా మిన్నగా చిత్రించి, ఆ పాత్ర తెలుగు బాష ఉన్నంత వరకు చిరస్మరణీయంగా, చిరస్థాయిగా పఠితల హృదయాలలో నిలిచివుండే విదంగా తనకు తానే సాటిగా చిత్రించారు.